


శుక్రవారం 26 డిసెంబర్ 2025 | పేజీలు : 10



## సంగారెడ్డి చర్చ్ లలో క్రిస్మస్ వేడుకల్లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి , డిసెంబర్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆసుపత్రి సిబ్బంది, పేషంట్ల సమక్షం లో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, రాక్ చర్చ్, హొసన్న చర్చ్, సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చర్చి లలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. .చర్చి పెద్దలు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు. .. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్ద్రతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ , క్రిస్టియన్ కోఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






2లో

## యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం..

మానవాళికి క్రీస్తు శాంతి సందేశం స్ఫూర్తిదాయకం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

ఘన స్వాగతం పలికిన నిర్వహాకులు..

వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన నీలం మధు





## పేదల కోసం ఆత్మార్పణ చేసిన త్యాగధనుడు

2లో

నైజాం నుండి అధికార కాంగ్రెస్ వరకు పోరాటం చేసిన వీరుడు , తాసిల్దారు పదవిని రుణపాయంగా వదిలిన నిస్వార్థపరుడు

పరుల బాధలను తన బాధగా ప్రేమ పంచిన కేవల్ కిషన్

సిద్ధాంతపరంగా కాకుండా అందర్నీ ఆదుకున్న ఆపద్బాంధవుడు.. తన ఆస్తిని భూమిని పేదలకు పంచిన ప్రేమమయుడు



## ఏసుప్రభు బోధనలను ప్రతి ఒక్కరు అనుసరించాలి

### పార్లమెంట్ ఇంచార్జ్ జి శుక్లవర్ధన్ రెడ్డి

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్)**ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు అనుసరించి పాటించాలని, శాంతి, సన్మార్గాన్ని సూచిస్తూ బైబిల్ గ్రంథంలో ఎన్ని మంచి మంచి వ్యాఖ్యలు పొందుపర్చబడ్డాయని, మంచి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు అనుసరించి దైవం సూచించిన దారిలో నడవాలని పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు పట్టణంలోని పస్తపూర్ వార్డులోని చర్చిలో జరిగిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పార్లమెంట్ ఇంచార్జ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చర్చి ప్రముఖుల సూచన మేరకు కేక్ కట్ చేశారు. చర్చి బాద్యులు జి శు క్లవర్ధన్ రెడ్డి కి శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యతకు చిహ్నం క్రిస్మస్ పర్వదినం అని, క్రైస్తవులు ఎంతో అరధ్యంగా ప్రేమించే ఏసుప్రభు జన్మదిన మాసం చివరి వారంలో క్రిస్మస్ పర్వదినం జరుపుకుంటారని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభవం వర్ధిల్లి ఏసుప్రభు ఆశీస్సులతో లోకకల్యాణం జరిగి రైతులు, వ్యాపారులు అన్నివర్గాల వారికి ఈ క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం కలిసి రావాలని, ఈ సందర్భంగా పస్తపూర్ క్రైస్తవులతో పాటు నియోజకవర్గ క్రైస్తవులకు ఏసుప్రభు పుట్టిన మాసం అనగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, చర్చి ప్రముఖులు, పాస్టర్, లిమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా చర్యలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 25:** ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిరంతర తనిఖీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం కలెక్టర్ శంకరంపేట ఆర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలను మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనం పెంచడం ఈ సందర్శనల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.మెడికల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మన స్మృతి దహన దివస్. స్త్రీ కుల వివక్షణ విమోచన దినం

**కల్వ ర్. 25. డిసెంబర్ ప్రజా జ్యోతి**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహాడ్‌లో 'మను స్మృతి'ను బహిరంగంగా దహనం చేశారు. అంటరానితనాన్ని, కుల వివక్షను సమర్థించే మనుస్మృతిని నిరసిస్తూ, సమానత్వం కోసం చేపట్టిన ఈ చారిత్రాత్మక చర్యను, దళితులు మరియు అంబేద్కరిస్టులు ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న "మనుస్మృతి దహన్ దిన్"గా జరుపుకుంటారు.

**ముఖ్యమైన అంశాలు:** చారిత్రక సందర్భం: 1927 మార్చిలో మహాడ్ చౌదర్ చెరువు వద్ద జరిగిన సత్యాగ్రహం తర్వాత, అగ్రవర్ణాల వారు ఆ చెరువును "శుద్ధి" చేశారు. దీనికి నిరసనగా అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేశారు.

నిరసన కారణం: మహిళలు మరియు నిమ్న కులాల పట్ల వివక్ష చూపిన, కుల ఆధారిత సమాజానికి మద్దతునిచ్చిన గ్రంథంగా




మనుస్మృతిని ఆయన భావించారు. ప్రాముఖ్యత: ఈ రోజు సామాజిక న్యాయం,



కుల నిర్మూలన మరియు మహిళా విముక్తికి ప్రతీకగా నిలుస్తుంది. ఉద్యమం: మహాడ్ సత్యాగ్రహంలో భాగంగా జరిగిన ఈ దహన కార్యక్రమం, దళితుల ఆత్మగౌరవ పోరాటంలో ఒక ప్రధాన మైలురాయి.
ఈ రోజును కేవలం మనుస్మృతిని కాల్చిన రోజుగానే కాకుండా, సమసమాజ స్థాపన ఆశయాలను గుర్తుచేసుకునే రోజుగా ఆచరిస్తారు.

## యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం..

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్కుల్ పరిధిలోని బ్యూలా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికి శాంతి సందేశం అందించిన దయామ యుడు యేసుక్రీస్తు అని కొనియాడారు.క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్ రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు, సోదర, సోదరీమణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఆత్మార్పణ చేసిన త్యాగధనుడు

**ప్రజా జ్యోతి రామాయంపేట డిసెంబర్ 25**
త్యాగానికి సిద్ధమైన వాడు ధీరత్వానికి మారుపేరుగా నిలుస్తాడు త్యాగం చేయడం అంటే సర్వసంతో పాటు ఆత్మ త్యాగానికి సిద్ధమవుడమే కొందరు తమ కోసం కాకుండా పరుల కోసమే సుఖ సంతోషాలను ఆస్తిపాస్తులను అర్పితం చేస్తారు ప్రపంచంలో పుట్టిన ప్రతి ప్రాణ తనను తన కుటుంబాన్ని అందాలమెక్కించి తరతరాల ఆస్తి సంపదలను అందించి చరిత్రలో కుటుంబం కోసం లిఖించబడాలని కోరుకుంటారు వారు చరిత్రహీనులుగా నిలిచిపోతారు కానీ కొందరు పరుల కోసం విశ్వం కోసం తాపత్రయపడుతూ జీవితం మొత్తం కూడా సమాజానికి అనాధలకు అంకితం చేస్తారు అనేకమంది తమ స్వార్థం కోసం కోట్లలో కలిసిపోతారు ధ్రువతారగా కోట్లలో ఒక్కరిగా నిలిచిపోతారు అటువంటి వారిలో ధీరత్వం వీరత్వం ఆత్మ ఆత్మస్థైర్యం మెండుగా ఉంటాయి లోకమే కుటుంబం గా నిలిచిపోతారు వీరాధివీరులైన మహారాష్ట్ర తానాజీ మాన్సూరి పండుగ సాయన్న కృష్ణ స్వామి ముద్రాజ్ కుల మతాలు తారతమ్యాలు లేకుండా అందరికీ ఆదర్శంగా సేవ చేశారు మరి తెలంగాణలో వెనుకబడిన మెదక్ ఒక నక్షత్రం ఉద్భవించింది కామ్రేడ్ కేవలు కిషను బ్రిటిష్ నైజాం కాలంలో తండ్రి పట్వారిగా ఎంతో సంపన్న కుటుంబంలో పుట్టిన కేవ ల్ కిషన్ విద్యార్థి దశ నుండే సమాజానికి అనుగారిన జాతులకు సహకరించడానికి ఉద్యమించాడు ఉస్మానియాలో బిఎ చదువుతుండగా అప్పటి నైజాం పొగడ్తలను విమర్శించాడు ఆంధ్ర మహాసభపేటలో జరిగినప్పుడు జోగి పేటలో జరిగినప్పుడు స్ఫూర్తి పొంది యువజన సమ్మేళనాలతో వాడి వేడి ప్రసంగాలతో వారిని ఉత్తేజం చేశాడు 1922 సెప్టెంబర్ ఏడోన మెదక్ జిల్లా తుర్కల మాదాపూర్ గ్రామంలో కేవల్ కిషన్ జన్మించాడు పట్వారి అయిన తండ్రి ఆయనకు ప్రభుత్వం తరపున తాసిల్దార్ ఉద్యోగము ఇప్పించిన అందులో అనేక మంది పేదల భూములు అన్యాకాంత ము దొరలు పట్వారిలా పోలీస్ పటేలా వల్ల అన్యాయం జరుగుతుందని గ్రహించి అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు లొంగకుండా పేదలకు భూములు వచ్చేలా కృషి చేశాడు రాజకీయంగా అప్పటి కమ్యూనిస్టు పార్టీ పేదలకోసం పోరాటం చేస్తున్న సమయంలో ఉద్యోగం వదిలి పూర్తిగా సామాజిక నిర్మూలన కోసం పనిచేశాడు అప్పటి దేశ్ పాండే పట్వారి దోరాలకు వ్యతిరేకంగాప్రజలకు పేద ప్రజలకు పంచి వే శాడు 40 గ్రామాల ప్రజలకు న్యాయంగా పంచడంతో దొరలు దేశ్ పాండే రెడ్డిలు కేవల్ కిషన్ ముందు ముందు తమకు కీటకంగా మార్తాడని పగబునారు శంకరంపేట్ మండలంలో ఒక గ్రామంలో ప్రజలను కలిసి అతని స్నేహితుడైన సాలే లక్ష్మయ్య తో స్కూటర్పై వస్తుండగా దొరలు దుర్మార్గులు కొందరు లారీ తో గుద్దించ డంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు కానీ కేవల కిషన్ ప్రజల గుండెల్లో అప్పటికి ఇప్పటికీ నిలిచి ఉన్నాడు ఎందరికో చేసిన సహకారాలు భూ పంపిణీలు మర్చిపోలేని వేలాదిమంది స్మరించుకుంటూ నేటికీ కూడా మెదక్ జిల్లాలో ఆయన పేర్లను 50 సంవత్సరాల క్రితం నుంచి పెట్టుకోవడం కిషన్ అనే పేరు ప్రతి ఊర్లో మారుమలగడం జరిగింది ఇంత ధీరుడైన త్యాగశీలి ముదిరాజ్ వారసత్వంతో చరిత్రలో నిలవడం నాయకులు స్వార్థం వదిలి ఆయన బాటలో నడవాలని కోరుకుంటున్నారు

# ప్రేమ ఐక్యత స్నేహభావానికి ప్రతీక క్రిస్మస్ పండగ



## ఏసుప్రభు అందరివాడు
### జన ఉద్ధారకుడు
### ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని మద్వార్, హనుమంత్రావ్ పేట్ గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డా పట్లోళ్ల సంజీవరెడ్డి క్రిస్మస్ వేడుకలో పాల్గోని క్రిస్మస్డే సందర్బంగా వారు మాట్లాడుతు..... విశ్వ మానవాళికి తమ ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమ మూర్తి క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, సర్పంచ్ లు స్వరూప సంజీవ్, సర్దార్, శివలక్ష్మి భూమన్న. శివరాజ్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు,రామ గౌడ్, మారుతీ దస్థ గౌడ్, మంచేందర్, సిద్దప్ప, సంగమేశ్వర్, నారాయణ, మల్లా గౌడ్. ఖలీల్, రమేష్ ,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు
### మైనార్టీ నాయకుడు తహర్ అలీ



**కల్హే ర్. 25.డిసంబర్. ప్రజా జ్యోతి** మైనారిటీ నాయకుడు తహర్ అలీ మేరీ క్రిస్మస్ పండుగను నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నూతన సర్పంచుతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తహేర్ అలీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహేర్ అలీ మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. అన్ని మతాలు, కులాలకు అతీతంగా పండుగలను కలిసి జరుపుకోవడం భారతీయ సంస్కృతికి గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సర్వమత సమానత్వాన్ని పాటిస్తూ ప్రజల ఐక్యత కోసం కృషి చేస్తుందని తెలిపారు.గ్రామాభివృద్ధికి నూతన సర్పంచుతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, క్రైస్తవ సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నేరడిగుంట-మక్తగూడెం సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్

**అందోలు, డిసెంబర్25, (ప్రజాజ్యోతి):** ప్రేమను పంచుతూ ఐక్యత, స్నేహభావాన్ని పెంచడమే క్రిస్మస్ పండగ పరమావధి అని నేరడిగుంట-మక్తగూడెం గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ అన్నారు. అందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో గురువారం క్రిస్మస్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న నేరడిగుంట-మక్తగూడెం సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ క్రైస్తవ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పండుగ నుద్దేశించి మాట్లాడుతూ.. గ్రామంలో కులమతాలకు అతీతంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రేమను పంచుతూ ఐక్యత, స్నేహభావాన్ని పెంచడమే క్రిస్మస్ పండగ పరమావధి అని, పండగ ఉద్దేశం ప్రతిబింబించేలా గ్రామంలో స్నేహ భావం పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామంలో ఏ పండుగ జరిగినా కుల మతాలకు అతీతంగా పండగలన్నీ గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని, అందుకు తన సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని తెలిపారు. తన దృష్టిలో అన్ని మతాల సారం ఒక్కటే అని, మన తోటి వారి కష్టాల్లో తోడుగా ఉంటే ఆ భగవంతుడు సంతోషిస్తాడని, ఆ దిశగా మనమంతా కృషి చేయాలని కోరారు. క్రిస్మస్ వేడుకల్లో గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు..



**కల్హే ర్. 25.డిసంబర్ ప్రజా జ్యోతి**
సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలంలోని మిరా?న్ పేట్, బిబిపేట్, కృష్ణాపూర్, మార్డి కల్హే ర్. మాసనపల్లి. తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ బండారి సంతోషమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి సాయిలు, క్రైస్తవ సోదరులు కమలాకర్, ప్రభుదాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సహోదరులు శాంతి సౌభాగ్యం. సకల సౌకర్యాలు సుఖ సంతోషాలు ఉండేటట్లు చూడాలని ఆ ప్రభు యేసయ్యకు కోరుకున్నట్టు క్రైస్తవ సోదరులు తెలిపారు మండలవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.





## తొర్నల్ నూతన సర్పంచ్‌కు రిటైర్డ్ టీచర్ల సన్మానం

నారాయణాఖేడ్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని తొర్నల్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగమేష్ పటేల్ భారీ మెజారిటీతో సర్పంచ్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం రోజున సంగారెడ్డి కి చెందిన రిటైర్డ్ టీచర్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నవీన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, సంగమేష్ పాటిల్, రాంచందర్ రెడ్డి, వీరన్న, సుధాకర్ రెడ్డి నూతన సర్పంచ్ సంగమేష్ పటేల్ ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సోదరులు బస్వారాజ్ న్యావది, మల్లికార్జున్ పాటేల్ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## సంతానం కలగడం లేదని మనస్థాపంతో చెట్టుకు ఉరివేసుకొని మృతి... సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ రవి గౌడ్..

కల్హే ర్. 25. డిసెంబర్ ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని కొత్తచెరువు తాండల్లో చెట్టుకు ఉరివేసుకొని మరణించిన సంఘటన వివరాలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. మృతుడు దేవసోత్ రూప్ సింగ్.తండ్రి.బాధ్య నాయక్, వయసు ట30 ఊసంవత్సరాలు కొత్తచెరువు తండా కు చెందిన వ్యక్తి, సుమారుగా 12సంవత్సరాల క్రితం అదే తాండలోని విస్లావత్ రాములు ఇంటికి ఇల్లారికం వెళ్లి కవితతో పెళ్లి చేసుకున్నాడు, మృతుడికి గత 12 సంవత్సరాలు అయినప్పటికీ కూడా పిల్లలు పుట్టడం లేదని బాధపడుతూ తాగుడు బానిస అయి నిన్న తేది 24.12.25 రాత్రి సమయం లో తన యొక్క వ్యవసాయ చెను లో వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని చనిపోయినాడు మృతుడి అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతి దేహానికి నారాయణఖేడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి శవపంచనామ కొరకు పంపించినట్లు తెలిపారు. శవ పంచనామా అనంతరం మృతదేహానికి బంధువులకు ఇవ్వడం జరిగింది.





# ఆధ్యాత్మిక ఉత్సవంగా మారిన నాలుగో రోజు అమ్మవారి మహాపూజలు





## సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తుల సందడి

**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 25** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగం నాలుగో రోజు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగింది. ఉదయం అమ్మవారి మహాపూజతో పాటు ఆవాహిత, స్థాపిత దేవతా పూజలు నిర్వహించారు. మూలమంత్రంగా శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర చండీ హవనాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో



మార్మోగింది. ఈ సందర్భంగా సువాసినులచే కుంకుమార్చనలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కుమారి కొరిడె శృతి, రుక్మాభట్ల సీతారామ శర్మ గారిచే నీరాజన సేవ నిర్వహించారు. తదుపరి ముత్యంపేట గౌరీశంకర శర్మ గారి అష్టావధానం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం కుమారి లాస్య, కుమారి త్రిపురలచే అమ్మవారికి నృత్య సేవ నిర్వహించగా, సాయంత్రం శ్రీ దేశపతి లలితామతి శర్మ గారిచే భువనేశ్వరి చక్రి భజన కార్యక్రమం భక్తులతో ఉత్సాహంగా సాగింది. రావి కోటి అరవింద్ శర్మ, రమేష్ బృందావన్ గారిచే నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పేద పండితులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిన్న గులాబీ.. నేడు హస్తం!

## గుండ్లపల్లి సర్పంచ్ భర్త పార్టీ మార్పులు కలకలం

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 25** :గ్రామానికి ఐదేళ్ల పాటు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలు ఓ మంచి వ్యక్తిని సర్పంచ్‌గా ఎన్నుకుంటారు. అయితే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో శివ్వంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో చోటుచేసుకున్న పరిణామాలు గ్రామస్థులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.

గుండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన పెంజర్ల మమత నర్సింహా యాదవ్ సర్పంచ్‌గా గెలుపొందారు. ఎన్నికల ప్రచార సమయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అగ్రనాయకుల ఫొటోలతో పోస్టర్లు ముద్రించి, తాము బీఆర్ఎస్ తరపునే పోటీ చేస్తున్నామని స్పష్టంగా ప్రచారం చేశారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహేందర్ యాదవ్, నర్సింహా యాదవ్ ఇద్దరూ తమ భార్యలను బరిలో నిలపగా, పార్టీపై నమ్మకంతో గ్రామస్థులు నర్సింహా యాదవ్ భార్య మమతకు సర్పంచ్‌గా పట్టం కట్టారు. ఎన్నికల సమయంలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులు సహకరించలేదని అసంతృప్తి ఉన్నప్పటికీ, తాను బీఆర్ఎస్ వాదినేనని నర్సింహా యాదవ్ అందరితో చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం నర్సాపూర్‌లో నిర్వహించిన నియోజకవర్గ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి తన భార్య లేకుండానే హాజరైన నర్సింహా యాదవ్, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే ఇదంతా జరిగిన మరుసటి



రోజే, గురువారం చిన్నగొట్టిముక్కుల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో గుండ్లపల్లి సర్పంచ్ భర్త పెంజర్ల నర్సింహా యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

కేవలం రెండు రోజుల వ్యవధిలో రెండు పార్టీల కండువాలు మార్చిన తీరుపై గ్రామస్థులు తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రేపు కమలం పార్టీ నాయకులు పిలిస్తే ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలోనూ చేరిపోయే పరిస్థితి ఉందేమోనని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు



## యేసుప్రభు కృపతో సమాజంలో వెలుగులు నింపాలి మాజీ ఎంపీపీ హరికృష్ణ

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 25:** దేవుని కుమారుడిగా మానవ రూపంలో జన్మించి, శ్రమల ద్వారా సంపూర్ణత సాధించిన యేసుప్రభు కృపతో ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు.

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని శివ్వంపేట మండలం మగ్దుంపూర్ గ్రామ శివారులోని యెహోవా యిరే మినిస్ట్రీస్ సంఘం ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పాస్టర్ తిమోతి, శారమ్మ దంపతుల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనే అవకాశం కలగడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మతాలు వేరైనా మనమంతా ఒక్కటేనని, కలిసిమెలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

అనంతరం క్రిస్మస్ విందు కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేసి పాస్టర్ల ఆశీర్వాదాలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బంజారా చర్చి వాక్యపదేశకులు రెవ. శ్రీనివాస్ నాయక్, మగ్దుంపూర్ సర్పంచ్ సోమ కృష్ణవేణి అశోక్, హస్తాల్‌పూర్ సర్పంచ్ నర్సింహా రెడ్డి, దొంతి బుద్ధుల బిక్షపతి, బిక్యతాండ భారతి సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బక్కి వెంకటయ్యకు అంబేద్కర్ యువజన సంఘం సన్మానం

## కోహిర్ మండల్ సమస్యలపై దృష్టి

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి వచ్చిన బక్కి వెంకటయ్యను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్మెడ అనిల్ కుమార్, జిల్లా సభ్యుడు నాగేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా చెల్మెడ అనిల్ కుమార్ మండలంలోని పలు గ్రామాల మౌలిక సమస్యలను బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బక్కి వెంకటయ్య అంబేద్కర్ యువజన సంఘానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# గుంతల మయమైన శేఖాపూర్ రోడ్డు

### జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ

జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్) జహీరాబాద్ నుండి వయా శేఖాపూర్ కర్ణాటక బార్డర్ బోనస్ పూర్ వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో నిధులను మంజూరు చేయించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులను చేయించడం లేదు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ తమ ప్రయాణ గమ్యాన్ని చేరుకుంటు జహీరాబాద్ మండలంలోని హొతి కె గ్రామం మీదుగా ప్రయాణిస్తూ శేకపూర్ గ్రామం మీదుగా మల్చేల్మా, పర్వపల్లి, బిడం పెట్, మనియార్ పల్లి, ఆనేగుంట, మల్చేల్మా, కుంచారం, తాండూర్ కు వెళ్లే వాహనదారులు నిత్యం గుంతలమాయమైన రోడ్డుపై ప్రయాణిస్తూ తరచు ప్రమాదాల బారిన పడటమే కాకుండా కొందరి ప్రాణాలను సైతం కోల్పోయారు అతికష్టమైన ప్రయాణాన్ని సాగిస్తూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయనిస్తున్నారు. గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, శేకపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చెప్మోద్దీన్ ,రేషన్ డీలర్స్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు గద్దమీది విజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై పడ్డ గుంతలను పరిశీలించి పక్షం రోజుల్లో రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టకపోతే సమీప గ్రామాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని, అక్కడ కూడా స్పందన రాకపోతే శేకపూర్, మల్చేల్మా, అనేగుంట, పర్వపల్లి, గోటిగార్ పల్లి బిడం పెట్ గ్రామ ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సైఫోద్దీన్ మొహమ్మద్ జాహిద్, మొహమ్మద్ పాషా, సదర్ మైబ్ పాశ ,ఇసాక్ షాబోద్దీన్ ,పాష భాయ్ మాచి రెడ్డి పల్లి ,మాజీ ఎంపీటీసీ నారాయణ్ గౌడ్ ,ఖుర్షిద్ మాజీ సర్పంచ్ జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# టీజి ఏఐవియఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగ లక్ష్మీ నరసింహ సేనా చారి

### ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ (ఏఐవియఫ్)

### జాతీయ కార్యదర్శిగా మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా లక్ష్మీ నరసింహ సేనా చారి నియామకం

**సిర్గాపూర్ డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి సిర్గాపూర్ మండల పరిధిలోని చిమల్పాడ్ గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహ సేనా చారి 2025 ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ నియామక పత్రాన్ని పోస్టు ద్వారా అధికారికంగా అందజేయడం జరిగింది.



 ఈ బాధ్యతలను జైన్ కుమార్ విశ్వకర్మ, జాతీయ వ్యవస్థాపకులు చెన్నయ్య జగదీశన్ ఆచార్య, జాతీయ ప్రధాన కార్యదర్శి అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శిగ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ సేనా చారి మాట్లాడు... తనపై నమ్మకంతో అప్ప గించిన ఈ గొప్ప బాధ్యతలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో నిర్వర్తిస్తానని, జాతీయ సమస్త టీం సభ్యులకు మరియు తెలంగాణ రాష్ట్రంలోని విశ్వకర్మ సభ్యులం దరికీ ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని, ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విశ్వకర్మ సమాజ అభివృద్ధికి, విశ్వకర్మ రాజకీయ అభివృద్ధికి, విశ్వకర్మ సమాజం కోల్పోయిన హక్కులను సాధించ డానికి, విశ్వకర్మ మహిళలను ఏకతాటిపై నిల బెట్టడానికి, విశ్వకర్మ యువతను చైతన్య వంతులను చేయడానికి, విశ్వకర్మ సీనియర్లకు గౌరవం కల్పించ డానికి, విశ్వకర్మ గవర్న మెంట్ ప్రైవేట్ ఉద్యోగులు, స్వయం ఉపాధి మరియు వృత్తిదారుల హక్కుల పరిరక్షణకు, విశ్వబ్రా హ్మణు ల పురోహితం హక్కుల సాధనకు, విశ్వకర్మల పూర్వ వైభవాన్ని తిరిగి రావడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ ప్రెసిడెంట్ సంతోష్

**కల్హేర్. 25. డిసెంబర్ ప్రజా జ్యోతి..** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్-17 ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించనున్న ఇంపాక్ట్ ట్రైనర్, నూతనంగా ఎన్నికైన మనూర్ గ్రామ సర్పంచ్ రమ్యా సిద్దారెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రాధ కృష్ణ మందిర్‌లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... గ్రామ సర్వతోముఖ అభివృద్ధికి సర్పంచ్ రమ్యా సిద్దారెడ్డి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారని



విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ భవిష్యత్తులో కూడా వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ ప్రెసిడెంట్ సంతోష్, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి చంద్రకాంత్, నారీ డైరెక్టర్ శ్వేతతో పాటు బెస్ట్ టీమ్ సభ్యులు సుశాంత్, మధుర చౌహాన్, జ్యోతిర్లింగం, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల గెలుపు బిఆర్ఎస్ పార్టీకి నూతన ఉత్తేజం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**నారాయణఖేడ్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గంలోని మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను నారాయణఖేడ్ లోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నూతనంగ గెలిచిన సర్పచ్ లకు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...,..నూతన సర్పంచుల గెలుపు బి ఆర్ ఎస్ పార్టీకి నూతన ఉత్తేజం తెస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంగ్టి మండలం తుర్కవడగామ సర్పంచ్ శరణప్ప, ఉప సర్పంచ్ స్వరూప పండరి. కిషన్ నాయక్ తండ సర్పంచ్ నేనవత్ స్వప్న, పులుకుర్తి సర్పంచ్ తుకారాం, రుప్లా తండ(వంగ్దల్) సర్పంచ్ శివరాం, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వాజ్‌పాయ్ సేవలు చిరస్మరణీయం

### మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పాయ్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్ పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు.. గురువారం మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారి వాజ్పేయి జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరం పేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధికి మాజీ దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ ఎంతగానో కృషి చేశారన్నారు. దేశ పటిష్టతకు పునాది వేయడంతో పాటు అన్ని రంగాల్లో భారతదేశంలో అభివృద్ధి చెందడానికి కృషి చేశారన్నారు. దేశానికి సుపరిపాలనను అందించాలని ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి గ్రామీణ శాఖ యోజన. స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా ఎన్నో జాతీయ రహదారులను నిర్మించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ. సుకుమార్. సాయి. సురేష్ సుధాకర్ బాగయ్య అంజయ్య వెంకయ్య అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేవారే అసలైన నాయకులు



### నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 25:** ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కారం చేసే వారే నిజమైన నాయకులని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి వీరాస్వామి, కుమ్మరి కృష్ణవేణి తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆవుల రాజిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నమ్మిన వారికే న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీని నమ్ముకుని వచ్చే ప్రతి కార్యకర్తకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.స్వరాష్ట్రం సాధిస్తే తెలంగాణను ధనిక రాష్ట్రంగా మారుస్తామని ప్రజలను నమ్మించిన కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

అబద్ధాలు చెప్పడంలో హరీష్ రావు దిట్టని,రైతులకు ఇప్పుడు కరెంట్ అవసరం లేదని చెప్పినా,ప్రభుత్వంపై బురద చల్లేందుకే లాక్‌బుక్‌ల అంశాన్ని ముందుకు తెస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన దోపిడీపై కవిత స్వయంగా బయటపెడుతున్న విషయాలే ఇందుకు సాక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం యాప్ ప్రవేశపెడితే,దాన్నే తప్పు చేసినట్లుగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,మండల సీనియర్ నాయకులు మాధవరెడ్డి,నవీన్ గుప్తా,కమల్ పూల్ సింగ్,సర్పంచులు బుర్ర మురళీ గౌడ్,మమత నర్సింహా యాదవ్,లక్ష్మీ గేమ్ సింగ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రహ్లాద్ చారి తదితరులు పాల్గొన్నారు.